RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
సోమవారం । 24 । ఆగస్టు । 2026

# సీనియర్ జర్నలిస్ట్ ఎం.ఏ. హమీద్ మృతి



**కొత్తగూడెం, ఆగస్టు 23 (తెలంగాణ వాణి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చండ్రుగొండకు చెందిన సీనియర్ పాత్రికేయుడు ఎం.ఏ. హమీద్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. ఆయన మృతితో జర్నలిస్టు వర్గాల్లో విషాదం నెలకొంది. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న హమీద్ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యారు. అత్యవసర చికిత్స నిమిత్తం కొత్తగూడెంలో డాక్టర్ నాగరాజు వద్ద చికిత్స పొందారు. పరిస్థితి మెరుగుపడకపోవడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మంలోని మమత హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. హమీద్ మృతి పట్ల పలువురు జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జర్నలిజం రంగంలో హమీద్ అందించిన సేవలను పలువురు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

# ఘనంగా శ్రీ రామలింగేశ్వర స్వామి, పార్వతీదేవి ఉపాలయాల విగ్రహ ప్రతిష్ఠ





**కొత్తగూడెం, ఆగస్టు 23 (తెలంగాణ వాణి):**
దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని శ్రీ పాండురంగ భజన మందిర ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ పార్వతీదేవి అమ్మవార్ల ఉపాలయాల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి. ఈ నెల 19 నుంచి 23 వరకు ఐదు రోజుల పాటు పాంచాహ్నిక దీక్షా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం చివరి రోజు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించి మూలా నక్షత్ర యుక్త తులా లగ్నంలో యంత్ర, విగ్రహ స్థిర ప్రతిష్ఠ జరిపారు. అనంతరం అన్నప్రసాద వితరణ, శాంతి కల్యాణం, బలిహరణ, ఆశీర్వచన కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మర్షి చేబ్రోలు సుబ్రహ్మణ్య శర్మ బృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ, అర్చకులు, సిబ్బంది, నిర్మాణ దాతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జనసేన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డా. గడల శ్రీనివాసరావు



**కొత్తగూడెం, ఆగస్టు 23 (తెలంగాణ వాణి):**



ఉమ్మడి ఖమ్మం--నల్గొండ--వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జనసేన పార్టీ అభ్యర్థిగా డాక్టర్ గడల శ్రీనివాసరావును ప్రకటించింది. జనసేన రాష్ట్ర నాయకుడు, అధికార ప్రతినిధి, ఉమ్మడి ఖమ్మం జిల్లా సమన్వయకర్తగా పనిచేస్తున్న డాక్టర్ గడల శ్రీనివాసరావుకు వైద్య ఆరోగ్య రంగంలో ఉన్నత స్థాయిలో సేవలందించిన అనుభవం ఉంది. తెలంగాణవ్యాప్తంగా వైద్య రంగంలో ఆయన విశేష సేవలు అందించారు. జనసేన జాతీయ కార్యదర్శి రామ్ తాళ్లూరి, రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్ డాక్టర్ గడల శ్రీనివాసరావు పేరును పార్టీ జాతీయ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు ప్రతిపాదించగా, ఆయన ఆమోదం తెలపడంతో అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా డాక్టర్ గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పట్టభద్రులు, ఉద్యోగులు, యువత, విద్యావంతులు, మేధావుల సమస్యలను శాసనమండలిలో బలంగా వినిపించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉమ్మడి మూడు జిల్లాల పట్టభద్రులు తనకు ఆశీస్సులు అందించి ఆదరించాలని కోరారు. తనను అభ్యర్థిగా ప్రకటించిన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, జాతీయ కార్యదర్శి రామ్ తాళ్లూరి, రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టభద్రుల మద్దతుతో ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకుని తెలంగాణలో జనసేన సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు.

# ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సమ్మెకు సీపీఎం సంపూర్ణ మద్దతు

**కొత్తగూడెం, ఆగస్టు 23 (తెలంగాణ వాణి):**
రవాణా రంగ కార్మికులు ఈ నెల 23వ తేదీ అర్ధరాత్రి నుంచి చేపట్టనున్న ఆటో బంద్‌కు సీపీఎం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బంద్‌ను విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు పిలుపునిచ్చారు. కొత్తగూడెంలోని మంచికంటి భవన్‌లో రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన సీపీఎం జిల్లా కమిటీ సమావేశంలో సుదర్శన్‌రావు మాట్లాడారు. ఆటో కార్మికులతో పాటు ప్రైవేట్ వ్యాన్లు, స్కూల్ వ్యాన్ల కార్మికులు చేపట్టనున్న బంద్‌కు ప్రజలు సహకరించాలని కోరారు. ఆటో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ. 12 వేల ఆర్థిక సహాయాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ ఆటోలు నడిపే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని, ర్యాపిడో, ఓలా, ఉబర్ వంటి సంస్థల సేవలను రద్దు చేసి ప్రభుత్వ ఆధ్వర్యంలో యాప్ ద్వారా రవాణా సేవలు నిర్వహించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మిక సంఘాల జేఏసీ బంద్‌కు పిలుపునిచ్చిందన్నారు.
బంద్‌ను విరమించాలని రవాణా శాఖ మంత్రి ప్రకటన చేయడం తప్ప, కార్మిక సంఘాల జేఏసీతో చర్చలు జరపకపోవడం సరికాదన్నారు. ఉచిత బస్సు సౌకర్యం అమలుతో ఆటో కార్మికుల ఆదాయం గణనీయంగా తగ్గి అనేక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుల భారంతో కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రవాణా రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, అన్నవరపు సత్యనారాయణ, కారం పుల్లయ్య, కే. బ్రహ్మచారి, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌ఏ నబి, నిమ్మల వెంకన్న, వంశీ, పిట్టల అర్జున్, చిలకమ్మ, వీర్ల రమేష్, గడ్డం స్వామి, భూక్యా రమేష్, కోబల్ నరేష్, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.




# అమ్మవారి దీవెనలే మనందరికీ మార్గదర్శకం

**- డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు**





**కొత్తగూడెం, ఆగస్టు 23 (తెలంగాణ వాణి):**
అమ్మలు కన్న అమ్మ పెద్దమ్మవారి దీవెనలే మనందరికీ మార్గదర్శకమని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి మండలం బంగ్లోస్ ఏరియా సెంట్రల్ పార్క్ సమీపంలోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం శ్రావణమాస బోనాల జాతర మహోత్సవాన్ని నిర్వహించారు. దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త పల్లా రాజనర్సు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు కొత్వాల శ్రీనివాసరావు, పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం ఎత్తుకొని బోనాల ప్రదర్శనలో పాల్గొన్నారు. అమ్మవారు మహిమాన్వితమైన తల్లి అని, ఆమె ఆశీస్సులు ప్రజలందరికీ శ్రీరామరక్షగా నిలుస్తాయని కొత్వాల పేర్కొన్నారు. బోనాల సందర్భంగా ఏర్పాటు చేసిన కళాకారుల ప్రదర్శనలు, విచిత్ర వేషధారణలు భక్తులను ఆకట్టుకున్నాయి. కొత్వాల కళాకారులతో కలిసి నృత్యం చేస్తూ వారిని ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో ధర్మకర్త పల్లా రాజనర్సు, బూసి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో కొత్తగూడెంలో పాస్‌పోర్ట్ సేవా కేంద్రం

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, ఆగస్టు 23 (తెలంగాణ వాణి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రధాన తపాలా కార్యాలయంలో త్వరలో పోస్ట్ ఆఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రం (గ్రూపాశాఖ) ఏర్పాటు కానుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. దీంతో జిల్లా ప్రజలకు పాస్‌పోర్ట్ సేవల కోసం ఇతర జిల్లాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తొలగనున్నాయని పేర్కొన్నారు. కొత్తగూడెంలో పాస్‌పోర్ట్ సేవా కేంద్రం ఏర్పాటు చేయాలని తాను కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయానికి పలుమార్లు లేఖలు రాసి, అధికారులతో సంప్రదింపులు జరిపినట్లు తెలిపారు. తన ప్రతిపాదనలపై అధికారులు సానుకూలంగా స్పందించారని చెప్పారు. హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి అనుమతితో కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పాస్‌పోర్ట్ సేవా డివిజన్ అండర్ సెక్రటరీ పరిశీలనకు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. కొత్తగూడెం ప్రధాన పారిశ్రామిక, గనుల, వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చెందిందని, ఇక్కడి నుంచి విదేశాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, యువత



సంఖ్య గణనీయంగా ఉందన్నారు. ప్రస్తుతం పాస్‌పోర్ట్ సేవల కోసం సుమారు 75 కిలో మీటర్ల దూరంలోని ఖమ్మం, మహబూబాబాద్ కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. దీంతో వృద్ధులు, మహిళలు, విద్యార్థులు సహా ప్రజలు సమయం, డబ్బు వృథా చేసుకుంటూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ అనంతరం కొత్తగూడెం జిల్లా కేంద్రంగా ఏర్పడిన నేపథ్యంలో ఇక్కడ పాస్‌పోర్ట్ సేవా కేంద్రం అవసరం ఎంతో ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అనుమతులు సాధించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నామని తెలిపారు. త్వరలోనే కేంద్రం నుంచి అధికారిక ఆదేశాలు వెలువడి కొత్తగూడెం హెడ్ పోస్టాఫీసులో పాస్‌పోర్ట్ సేవా కేంద్రం అందుబాటులోకి వస్తుందని కూనంనేని సాంబశివరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

# బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక



**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, ఆగస్టు 23 (తెలంగాణ వాణి):**
బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పోచమ్మతల్లి దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. లక్ష్మీదేవిపల్లి మండలం సింగరేణి బంగ్లాస్ గేటు సమీపంలోని శ్రీ పోచమ్మతల్లి దేవాలయంలో ఆదివారం శ్రావణమాస బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు శ్రావణ బోనాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. బోనాల పండుగ ప్రకృతిని, పర్యావరణాన్ని ఆరాధించే విశిష్ట సంప్రదాయమని అన్నారు. గ్రామాలు, పట్టణాలు సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని కోరుతూ అమ్మవార్లను కొలవడం తెలంగాణ సంస్కృతిలో భాగమన్నారు. భక్తిభావంతో నిర్వహించే ఇలాంటి ఉత్సవాలు ప్రజల్లో సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. పోచమ్మతల్లి చల్లని దీవెనలతో నియోజకవర్గ ప్రజలందరూ శాంతి, సౌభాగ్యాలతో సుఖసంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.



కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. సాబీర్ పాషా, కొత్తగూడెం మున్సిపల్ మేయర్ మూడ్ గణేష్, ఆలయ ధర్మకర్త రాజ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో జూనియర్ టెక్నీషియన్ పోస్టులకు రాత పరీక్ష



**కొత్తగూడెం, ఆగస్టు 23 (తెలంగాణ వాణి):**
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో ఖాళీగా ఉన్న జూనియర్ టెక్నీషియన్ (ల్యాబ్), టీ అండ్ ఎస్ గ్రేడ్-డి, జూనియర్ టెక్నీషియన్ (ఎక్స్‌రే), టీ అండ్ ఎస్ గ్రేడ్-డి పోస్టుల భర్తీకి అంతర్గత అభ్యర్థులకు ఆదివారం రాత పరీక్ష నిర్వహించారు.
కొత్తగూడెంలోని సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో, సీసీ కెమెరాల నిఘా మధ్య పరీక్ష ప్రశాంతంగా జరిగింది. జూనియర్ టెక్నీషియన్ (ల్యాబ్)కు సంబంధించిన 15 పోస్టులకు 72 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా 70 మంది పరీక్షకు హాజరయ్యారు. జూనియర్ టెక్నీషియన్ (ఎక్స్‌రే)లోని 6 పోస్టులకు 7 మందికి హాల్ టికెట్లు జారీ చేయగా అందరూ పరీక్షకు హాజరయ్యారు.
పరీక్షను జీఎం (పర్సనల్) ఈఈ అండ్ ఆర్సీ ఏ.జే.ఎం. మురళీధరరావు, ఏజీఎం (విజిలెన్స్) ఎస్.వి. మురళీధర రాజు పర్యవేక్షించారు. నియామక ప్రక్రియ పూర్తిగా మెరిట్ ఆధారంగానే జరుగుతుందని, దళారులను నమ్మి మోసపోవద్దని అభ్యర్థులకు సూచించారు. పరీక్ష ఫలితాలను ఆదివారం రాత్రి నుంచే సింగరేణి అధికారిక వెబ్‌సైట్‌తో పాటు ప్రధాన కార్యాలయ నోటీస్ బోర్డులో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. పర్యవేక్షణలో ఏజీఎం (పర్సనల్) పి. వేణుగోపాలరావు, పర్సనల్ మేనేజర్ బి. సమ్మయ్య, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ డి. నాగేశ్వరరావు, విజిలెన్స్ అధికారులు ఎండీ గౌసుద్దీన్, షిండే సాయినాథ్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద తదితరులు పాల్గొన్నారు.

# లచ్చగూడెం గడ్డి చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**టేకులపల్లి, ఆగస్టు 23 (తెలంగాణ వాణి):**
టేకులపల్లి మండలం లచ్చగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గడ్డి చెరువును ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదివారం పరిశీలించారు. చెరువులో నీరు లేకపోవడంతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, సమస్యను పరిష్కరించాలని కోరారు. రైతుల సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, సింగరేణి జీఎం ఈసం కృష్ణయ్యతో కలిసి బైక్‌పై గడ్డి చెరువు వద్దకు వెళ్లి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఓపెన్‌కాస్ట్‌లో అందుబాటులో ఉన్న నీటిని తక్షణమే గడ్డి చెరువులోకి మళ్లించేలా చర్యలు చేపట్టించారు. దీంతో చెరువులోకి నీరు చేరే అవకాశం ఏర్పడటంతో రైతులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు అవసరమైన సమయంలో వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్కినేని శ్యామ్, కోరం సురేందర్, లచ్చగూడెం సర్పంచ్ ఎదలపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి ఔదార్యం

**కొత్తగూడెంలో ఉచిత పోలీస్ ఉద్యోగ శిక్షణ శిబిరం**



**అశ్వారావుపేట, ఆగస్టు 23 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల కోసం జిల్లా కేంద్రం కొత్తగూడెంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ శిబిరాలను యువత సద్వినియోగం చేసుకోవాలని ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏ కోఆర్డినేటర్ సురభి రాజేష్ కోరారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 'చేయూత' కార్యక్రమం ద్వారా విద్యాసంస్థల్లో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయని ఆయన అన్నారు. మండలంలో కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న యువత కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. శిక్షణకు ఆగస్టు 27వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, సెప్టెంబర్ 1వ తేదీ నుంచి తొలి బ్యాచ్ శిక్షణ ప్రారంభమవుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 8985096699 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. యువతకు ఉచిత శిక్షణ అందించేందుకు చొరవ తీసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి సురభి రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు.

RNI NO. APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
సోమవారం | 24 | ఆగస్టు | 2026

# ఎస్ఐఆర్ రెండో విడతలో కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఏలు చురుగ్గా పాల్గొనాలి

**- డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**





**కొత్తగూడెం, ఆగస్టు 23 (తెలంగాణ వాణి):**
ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ) రెండో విడత కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) చురుగ్గా పాల్గొనాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఓటరు హక్కును కాపాడటం తమ బాధ్యతగా భావించాలని సూచించారు.
చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయంలో ఆదివారం డీసీసీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఇల్లందు, పినపాక, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు, సూపర్‌వైజర్లు, బీఎల్ఏలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా తోట దేవి ప్రసన్న, జారె ఆదినారాయణ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ తొలి విడతలో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఏలు, అధికారులు సమన్వయంతో అహర్నిశలు కృషి చేసి జిల్లాను రాష్ట్రంలో ముందంజలో నిలిపారని అభినందించారు. రెండో విడతలో కొత్త ఓట్ల చేర్పింపుతో పాటు ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులను పక్కాగా చేపట్టాలని సూచించారు. అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా జాబితాలో నమోదు కాకుండా మిగిలిపోకూడదని, అదేవిధంగా అనర్హుల ఓట్ల విషయంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునేలా పరిశీలన చేయాలని సూచించారు. ఈ సందర్భంగా 22 మండలాలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాలను ఆయా నియోజకవర్గాల బాధ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు, సూపర్‌వైజర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేటలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**- అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు: ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**




**అచ్చంపేట, ఆగస్టు 23 (తెలంగాణ వాణి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా అచ్చంపేట పట్టణంలోని అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పుల్ల రవీందర్‌కు టీఆర్‌పీ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది: -ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి: టీఆర్‌పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్**

**జయశంకర్ భూపాలపల్లి, ఆగస్టు 23 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



చిట్యాల మండలంలో ఇటీవల జర్నలిస్ట్ పుల్ల రవీందర్‌పై జరిగిన దాడిని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) తీవ్రంగా ఖండించింది. బాధిత జర్నలిస్టుకు అండగా నిలిచి, దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునేలా పోరాటం కొనసాగిస్తామని టీఆర్‌పీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ తెలిపారు. ఆదివారం రవి పటేల్‌తో పాటు పార్టీ జిల్లా నాయకులు పుల్ల రవీందర్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం టీఆర్‌పీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నతో పుల్ల రవీందర్‌ను ఫోన్‌లో మాట్లాడించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న పుల్ల రవీందర్ ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకుని, అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. రవి పటేల్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలపై ఎక్కడ దాడులు జరిగినా టీఆర్‌పీ చూస్తూ ఊరుకోదని అన్నారు. బాధితులకు అండగా నిలిచి న్యాయం కోసం పోరాడుతామని తెలిపారు. జర్నలిస్ట్ పుల్ల రవీందర్‌పై దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఆర్‌పీ నాయకులు సాద మల్లన్న ముదిరాజ్, అబ్బెంగుల రాజయ్య, ముకిరాల సుధాకర్‌రావు, ఇనుగోల పరిణయ్ రాజ్, మోటపోతుల సమ్మయ్య, వైద్య లక్ష్మణ్, పైడిపాల కుమార్ తదితర జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి పరిరక్షణ, 12వ వేతన సవరణ కమిటీ సాధన సదస్సును జయప్రదం చేయాలి

**- ఏబీకేఎంఎస్ జాతీయ కార్యదర్శి పి. మాధవ నాయక్**

**కొత్తగూడెం, ఆగస్టు 23 (తెలంగాణ వాణి):**
ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిని పరిరక్షించడంతో పాటు కార్మికుల హక్కులు, ప్రయోజనాలను కాపాడేందుకు 12వ జాయింట్ బైపార్టైట్ కమిటీ ఫర్ ది కోల్ ఇండస్ట్రీ (జేబీసీసీఐ) వేతన సవరణ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ఏబీకేఎంఎస్ జాతీయ కార్యదర్శి పి. మాధవ నాయక్ డిమాండ్ చేశారు. ఈ నెల 25న కొత్తగూడెం రైటర్ బస్తీలోని కేఓఏ క్లబ్ ఆవరణలో నిర్వహించనున్న సింగరేణి పరిరక్షణ, 12వ వేతన సవరణ కమిటీ సాధన సదస్సును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సింగరేణి కేవలం బొగ్గు సంస్థ మాత్రమే కాదని, వేలాది కార్మిక కుటుంబాలకు జీవనాధారమని, తెలంగాణ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు.

**రూ.50 వేల కోట్లకు పైగా బకాయిలతో ఆర్థిక ఒత్తిడి**
తెలంగాణ ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్‌కో, జెన్‌కో నుంచి సింగరేణికి రావాల్సిన బకాయిలు సకాలంలో అందకపోవడంతో సంస్థ రూ.50 వేల కోట్లకు పైగా బకాయిల భారంతో ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోందని మాధవ నాయక్ పేర్కొన్నారు. సింగరేణి వంటి కీలక ప్రభుత్వ రంగ సంస్థ ఆర్థికంగా బలహీనపడితే దాని ప్రభావం సంస్థ భవిష్యత్తుతో పాటు కార్మిక కుటుంబాలపై పడే ప్రమాదం ఉందన్నారు.
సింగరేణికి రావాల్సిన బకాయిలను సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవడంతో పాటు సంస్థ ఆర్థిక పరిరక్షణకు సమగ్ర చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**12వ వేతన సవరణ కమిటీ ఏర్పాటులో జాప్యం వద్దు**
12వ వేతన సవరణ కమిటీ ఏర్పాటులో జరుగుతున్న జాప్యం కారణంగా సింగరేణి కార్మికుల్లో ఆందోళన నెలకొందని తెలిపారు. ఇకనైనా ఆలస్యం చేయకుండా 12వ జేబీసీసీఐ వేతన సవరణ కమిటీని వెంటనే ఏర్పాటు చేసి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి పరిరక్షణ, సంస్థ ఆర్థిక బలోపేతం, కార్మికుల హక్కుల పరిరక్షణ, 12వ వేతన సవరణ కమిటీ సాధన అనే నాలుగు ప్రధాన అంశాలపై కార్మికులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.
ఈ నెల 25న జరిగే సదస్సులో బీఎంఎస్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి రామ్మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని సింగరేణి పరిరక్షణ, సంస్థ ఆర్థిక పరిస్థితి, కార్మికుల హక్కులు, 12వ వేతన సవరణ కమిటీ సాధనపై మాట్లాడనున్నట్లు తెలిపారు. సింగరేణికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు ప్రత్యేక అతిథులుగా పాల్గొని కార్మిక సంక్షేమం, సామాజిక న్యాయం తదితర అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించనున్నారని పేర్కొన్నారు.



**సింగరేణి కోసం ఐక్యంగా నిలబడాలి**
సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, సింగరేణి పరిరక్షణను కోరుకునే ప్రతి ఒక్కరూ సదస్సుకు పెద్ద సంఖ్యలో హాజరై సంస్థ పరిరక్షణ, ఆర్థిక బలోపేతం, కార్మికుల హక్కుల సాధన, 12వ వేతన సవరణ కమిటీ ఏర్పాటుకు ఐక్యంగా గళం వినిపించాలని మాధవ నాయక్ కోరారు.

# కుంగ్‌ఫుతో ఉజ్వల భవిష్యత్తు



**- జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

**చుంచుపల్లి, ఆగస్టు 23 (తెలంగాణ వాణి):**
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. చుంచుపల్లి మండలంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం శావలిన్ లోహాన్ కుంగ్‌ఫు ఫౌండర్ బానోత్ సాగర్ మాస్టర్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన బాలబాలికలు, యువకులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యెర్రా కామేష్ అర్హత సాధించిన క్రీడాకారులకు ఎల్లో, ఆరెంజ్, గ్రీన్, బ్లూ, బ్రౌన్, బ్లాక్ బెల్టులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో రాణించడం ద్వారా విద్యార్థులకు గుర్తింపు, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను చదువుకే పరిమితం చేయకుండా క్రీడల్లోనూ ప్రోత్సహించాలని కోరారు. ఏషియన్ గేమ్స్‌లో వూషూ విభాగంలో కుంగ్‌ఫుకు అవకాశం ఉన్నందున ప్రతిభ కలిగిన క్రీడాకారులకు మంచి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం పట్టణంలోని ప్రగతి మైదానంలో కుంగ్‌ఫు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, ఆసక్తి ఉన్న వారికి శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వి. అమర్‌సింగ్, సీనియర్ మాస్టర్లు ఎల్. ఆదినారాయణ, పి. కాశీ హుస్సేన్, ఎ. రాంబాబు, జి. రాంబాబు, యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మాలోత్ రాజా, కె. శ్రీనివాస్, ఎన్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**- స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**అచ్చంపేట, ఆగస్టు 23 (తెలంగాణ వాణి న్యూస్ ప్రతినిధి):**
పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టిందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, డీసీసీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఉప్పునుంతల మండల కేంద్రంలో మండల రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలకు సన్నబియ్యం అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో జారీ చేసిన రేషన్ కార్డులతోనే అనేక కుటుంబాలు కొనసాగుతున్నాయని, కుటుంబాలు పెరిగినా గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదని విమర్శించారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత ప్రభుత్వం ఏటీఎం కార్డు తరహాలో స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తోందని చెప్పారు. రైతులు పండించిన సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందించడంతో పాటు ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి, అదే బియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు సన్నబియ్యంగా అందిస్తున్నామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లతో పాటు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గమనించి ఆలోచించాలని కోరారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి సునీత, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 100 అడుగుల రోడ్డు విస్తరణపై ఉస్మాన్‌నగర్ వాసుల ఆందోళన

**న్యాయం చేయాలని ఎంపీ రఘునందన్‌రావును కలిసిన కాలనీ ప్రజలు**




**తెల్లాపూర్, ఆగస్టు 23 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఉస్మాన్‌నగర్‌లో 100 అడుగుల రోడ్డు విస్తరణతో తమ ఇళ్లు నష్టపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ కాలనీ వాసులు మెదక్ ఎంపీ రఘునందన్‌రావును కలిసి తమ సమస్యను వివరించారు. రోడ్డు విస్తరణలో భాగంగా సుమారు 14 ఇళ్లు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని వారు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. తమ ఇళ్లు, కుటుంబాలకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సమస్యను పరిష్కరించాలని కోరారు. కాలనీ వాసుల సమస్యను ఎంపీ రఘునందన్‌రావు సానుకూలంగా విని, సమస్య పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. రోడ్డు విస్తరణలో ప్రజలకు నష్టం కలగకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు తగిన చర్యలు తీసుకోవాలని ఉస్మాన్‌నగర్ వాసులు కోరారు. కార్యక్రమంలో బీజేపీ తెల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు రాంబాబు గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ప్రవీణ్‌కుమార్ యాదవ్, ఉపసర్పంచ్ మంజు, కావలి రాములు, వార్డు సభ్యులు కావలి లక్ష్మీనారాయణ, దర్శనం గున్నమ్మ, దర్శనం కుమార్, గణ వినోద్‌కుమార్, పరశు రాములు, నర్రేగూడెం నరసింహ, బీజేపీ నాయకులు కురుమ శంకర్, గౌరటి అమృత, గొల్ల సాయి, లక్ష్మి, కావలి ప్రవీణ్, దర్శనం గణేష్, దర్శనం రాజు, కార్తీక్, కమర్ పాండు, కురుమ పద్మ, కుమ్మరి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# 474.82 కోట్లతో రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**- నేడు నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో మంత్రుల పర్యటన**

**అచ్చంపేట, ఆగస్టు 23 (తెలంగాణ వాణి న్యూస్ ప్రతినిధి):**
నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో సోమవారం వైద్య, ఆరోగ్య శాఖ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మొత్తం రూ.474.82 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు.

**బల్మూర్‌లో మూడు రహదారి పనులు**
అచ్చంపేట నియోజకవర్గంలోని బల్మూర్‌లో రూ.146.71 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న మూడు హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) రహదారి పనులకు మంత్రులు శంకుస్థాపన చేయనున్నారు. అమ్రాబాద్-ఇప్పలపల్లి రహదారి బలోపేతం, బల్మూర్-నాగర్‌కర్నూల్ పీడబ్ల్యూడీ రహదారి విస్తరణ, అచ్చంపేట-రాకొండ రహదారి విస్తరణ పనులు ఇందులో ఉన్నాయి.

**కర్నెతాండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రారంభం**
అనంతరం వనపర్తి జిల్లాలో కర్నెతాండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును మంత్రులు ప్రారంభించనున్నారు.

**కొల్లాపూర్‌లో పలు రహదారి పనులు**
కొల్లాపూర్ నియోజకవర్గంలోని దావాజిపల్లిలో రూ.41.75 కోట్లు, వీపనగండ్లలో రూ.30.01 కోట్లు, పెద్దగడలో రూ.45.60 కోట్లు, చిన్నంబావిలో రూ.39 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

**పెంట్లవెల్లిలో ఏడు పనులకు భూమిపూజ**
పెంట్లవెల్లి మండలంలో రూ.171.75 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఏడు రహదారి అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించనున్నారు. పెంట్లవెల్లి--వనపర్తి, పెంట్లవెల్లి-శ్రీరంగాపూర్, పెద్దకార్పాముల--అంబట్పల్లి, రాజాపూర్-ఏదుల, కొల్లాపూర్--లింగాల, తీగలపల్లి--ఏదుల, షనాయిలపల్లి--గౌరెడ్డిపల్లి రహదారుల విస్తరణ, బలోపేతం పనులు ఇందులో ఉన్నాయి. రహదారి అభివృద్ధి పనులు పూర్తయితే ఆయా ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడి, గ్రామాలు, మండల కేంద్రాలు, ప్రధాన పట్టణాల మధ్య రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి.







RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
సోమవారం ı 24 ı ఆగస్టు ı 2026

# సొంత నిధులతో సీసీ రోడ్డు నిర్మిస్తున్న మాజీ కౌన్సిలర్ చిట్టి ఉమేష్

- బీమ్యాక్ సొసైటీలో రోడ్డు పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి శంకుస్థాపన



**తెల్లాపూర్, ఆగస్టు 23 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బీమ్యాక్ కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి తాజా మాజీ కౌన్సిలర్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు చిట్టి ఉమేష్ తన సొంత నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఉస్మాన్‌నగర్ బీమ్యాక్ సొసైటీలో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం సాయంత్రం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామచంద్రాపురం, తెల్లాపూర్ పరిధిలోని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. బీమ్యాక్ సొసైటీ ప్రజల సంక్షేమానికి అండగా ఉంటామని, కాలనీలో తాగునీటి సమస్యను కూడా పరిష్కరించామని పేర్కొన్నారు. చిట్టి ఉమేష్ సొంత నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. కాలనీ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో చిట్టి ఉమేష్ చేపట్టిన ఈ నిర్మాణ పనులపై కాలనీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, దోకూరి రవీందర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, అంతగిరిపల్లె ప్రేమ్‌కుమార్, కురుమ మాణిక్యం, కుమ్మరి శ్రీశైలం, కుమ్మరి మల్లేశం, శ్రీపాల్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు. బీమ్యాక్ సొసైటీ కమిటీ అధ్యక్షుడు కె. సంజీవ ప్రసాద్, ఉపాధ్యక్షుడు పి. మాధవ రావు, ప్రధాన కార్యదర్శి డి. ఏడుకొండలు,జాయింట్ సెక్రటరీ బి. ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి జె. వాసుదేవరావు, డైరెక్టర్లు వి. గోవర్ధన్, ఎం.సందీప్‌రెడ్డి, యు. సూరయ్య, ఎం. ఆనంద్, మాజీ అధ్యక్షుడు జె. శివనారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులతోపాటుకాలనీసభ్యులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ చరిత్రలోనే సంచలనం...

- కొత్తగూడెం బస్టాండ్‌లో గంజాయి గందరగోళం!
- దొరికిందెంత..? బయటకు వెళ్లిందెంత..?
- టాస్క్‌ఫోర్స్, స్నిఫర్ డాగ్స్‌కు చిక్కని గంజాయి ప్యాకెట్లు
- పోలీసులు వెళ్లిన కొద్దిసేపటికే పోలీస్‌స్టేషన్‌కు చేరిన గంజాయి
- పోలీసులు-ఆర్టీసీ అధికారుల వేర్వేరు ప్రకటనలతో అనుమానాల మబ్బులు





**కొత్తగూడెం, ఆగస్టు 23 (తెలంగాణ వాణి)**
కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్‌లో గంజాయి వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బస్టాండ్‌లో గంజాయి ప్యాకెట్లు ఉన్నాయన్న సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించడం,అనంతరండీఎస్పీ ఆదేశాలతో ప్రత్యేక శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్స్‌తోనూ గాలింపు చేపట్టడం,అయినప్పటికీ గంజాయి దొరకకపోవడం.. ఆ తర్వాత కొద్దిసేపటికే ఆర్టీసీ సిబ్బందిగంజాయిప్యాకెట్లను పోలీస్‌స్టేషన్‌లోఅప్పగించడంపలుఅనుమానాలకు తావిస్తోంది.

**అసలు బస్టాండ్‌లో ఏం జరిగింది?**
కొత్తగూడెం బస్టాండ్‌లో గంజాయి ఉందన్న సమాచారంతో ఈనెల 18న టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేపట్టి బస్టాండ్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించినప్పటికీ గంజాయి ప్యాకెట్లు తమకు లభించలేదు. దింతో మరోసారి 21వ తేదిన డిఎస్పీ ఆదేశాలలతో ప్రత్యేకంగా శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్స్‌తోనూ బస్టాండ్ మొత్తాన్ని తనిఖీ చేశారు. అయినప్పటికీ గంజాయి నిల్వలు ఎక్కడ ఉన్నాయో జాడ తెలియలేదు. కానీ ఆర్టీసీ అధికారులు తాము గంజాయి గుర్తించినట్టు తెలిపి స్థానిక 1టౌన్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్టు తెలిపారు.ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతోంది. అటు టాస్క్ ఫోర్స్ సిబ్బంది, ఇటు ప్రత్యేక శిక్షణ పొందిన డాగ్స్ కూడా గుర్తించలేని ప్యాకెట్లు.. ఆ తర్వాత ఆర్టీసీ సిబ్బందికి ఎలా కనిపించాయి? అన్నదే ఇప్పుడు చర్చకు కేంద్రబిందువుగా మారింది.

**పోలీసులు వెళ్లిన తర్వాతే ప్యాకెట్లు ప్రత్యక్షమయ్యాయా?**
ఆర్టీసీ అధికారులు చెబుతున్న వివరాలు మరో కోణాన్ని తెరపైకి తెస్తున్నాయి. శుక్రవారం ఆర్టీసీ బస్ లో అనుమానాస్పదంగా ఉన్న ప్యాకెట్లను ఆర్టీసీ సిబ్బంది గుర్తించి డిసి రూములో భద్రపరిచి కొత్తగూడెం వన్‌టౌన్ పోలీసులకు అప్పగించినట్టు ఆర్టీసీ డీఎం పేర్కొంటున్నారు.
అయితే పోలీసులు మాత్రం తమకు అందిన సమాచారంతో ముందుగానే తనిఖీలు నిర్వహించామని, టాస్క్‌ఫోర్స్ బృందం గాలించినప్పటికీ గంజాయి లభించని కారణంతో మరోసారి శుక్రవారం స్నిఫర్ డాగ్స్‌తో కూడా తనిఖీలు నిర్వహిం చినప్పటికీగంజాయిదొరకలేదనిపోలీస్‌వర్గాలు వెల్లడిస్తున్నాయి.
దీంతో ఒకే ఘటనపై పోలీసుల వాదన ఒకలా.. ఆర్టీసీ అధికారుల వాదన మరోలా ఉండటం అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది.

**దొరికిందెంత? బయటకు వెళ్లిందెంత?**
ఈ వ్యవహారంలో మరో కీలకమైన అంశం గంజాయి పరిమాణం. బస్టాండ్‌లో మొదట ఎంత మొత్తంలో గంజాయి ఉందన్న సమాచారం పోలీసులకు వచ్చింది? ఆర్టీసీ సిబ్బంది పోలీసులకు అప్పగించిన ప్యాకెట్ల బరువు ఎంత? అసలు సమాచారం ఇచ్చిన సమయంలో పేర్కొన్న పరిమాణానికి, తర్వాత పోలీస్‌స్టేషన్‌కు చేరిన గంజాయికి మధ్య ఏమైనా తేడా ఉందా? అనే ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి.

**ఈ ప్రశ్నలకు అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.**
**సీసీ కెమెరాలే కీలక ఆధారం**

బస్టాండ్‌లోని సీసీ కెమెరాల ఫుటేజీని పూర్తిస్థాయిలో పరిశీలిస్తే ఈ వ్యవహారంలోని అనేక ప్రశ్నలకు సమాధానాలు లభించే అవకాశం ఉంది. గంజాయి ప్యాకెట్లు ఎక్కడి నుంచి వచ్చాయి? ఎవరైనా వాటిని బస్టాండ్‌లో వదిలారా? పోలీసులు తనిఖీలు చేస్తున్న సమయంలో అవి ఎక్కడ ఉన్నాయి? ఆర్టీసీ సిబ్బంది వాటిని ఎప్పుడు గుర్తించారు? పోలీస్‌స్టేషన్‌కు ఎవరు తీసుకెళ్లారు? వంటి అంశాలపై సీసీ కెమెరాలు కీలక ఆధారాలుగా మారే అవకాశం ఉంది.
అలాగే గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్న ప్రదేశం, సమయం, వాటిని గుర్తించిన సిబ్బంది వివరాలు, పోలీసులకు సమాచారం ఇచ్చిన సమయం, పోలీస్‌స్టేషన్‌కు అప్పగించిన సమయం వంటి అంశాలను నమోదు చేస్తే ఘటనకు సంబంధించిన వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**దర్యాప్తుతోనే వీడనున్న మిస్టరీ**
బస్టాండ్ వంటి ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతంలో గంజాయి ప్యాకెట్లు బయటపడటం ఆందోళన కలిగించే అంశం. మరోవైపు, పోలీసులు ముందుగానే తనిఖీలు చేసినప్పటికీ గంజాయి దొరకకపోవడం, అనంతరం ఆర్టీసీ సిబ్బంది వాటిని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించడం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది.

ఈ నేపథ్యంలో పోలీసులు, ఆర్టీసీ అధికారులు సమన్వయంతో పూర్తి స్థాయి విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది. గంజాయి బస్టాండ్‌కు ఎలా చేరింది? దాని వెనుక ఎవరున్నారు? ప్యాకెట్లు ఎంతకాలంగా అక్కడ ఉన్నాయి? తనిఖీల సమయంలో అవి ఎందుకు కనిపించలేదు? అనే ప్రశ్నలకు సమాధానాలు దొరికితేనే ఈ వ్యవహారంపై నెలకొన్న అనుమానాలకు తెరపడనుంది. ఆర్టీసీ బస్టాండ్‌ను అక్రమ రవాణాకు అడ్డాగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయా? లేక తనిఖీల్లో జరిగిన లోపాలే ఈ గందరగోళానికి కారణమా? ప్రస్తుతం ఈ ప్రశ్నలకు సమాధానం కోసం పోలీసుల దర్యాప్తు, సీసీ కెమెరాల ఫుటేజీ, స్వాధీనం చేసుకున్న గంజాయి ప్యాకెట్ల వివరాలపై అందరి దృష్టి నెలకొంది.

# ఉషోదయ పీపుల్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం

- మహిళా చిరు వ్యాపారులను అభినందించిన మేయర్ మూడ్ గణేష్, డాక్టర్ నయీమ్ ఖురేషి





**కొత్తగూడెం, ఆగస్టు 23 (తెలంగాణ వాణి):**
మహిళలు నిర్వహించే చిరు వ్యాపారాలు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంతో పాటు సమాజానికి కూడా ఉపయోగపడతాయని కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ అన్నారు.చిరు వ్యాపారులు, ముఖ్యంగా మహిళా వ్యాపారులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఉషోదయ సంస్థ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని ఉర్దూఘర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన 'పీపుల్స్ ఎగ్జిబిషన్'ను ఆదివారం మేయర్ మూడ్ గణేష్, రాష్ట్ర మైనారిటీ నాయకుడు, ఉర్దూఘర్ చైర్మన్ డాక్టర్ నయీమ్ ఖురేషి ప్రారంభించారు. ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన అనంతరం మేయర్, డాక్టర్ నయీమ్ ఖురేషి స్టాళ్లను సందర్శించి వ్యాపారులతో మాట్లాడారు. వివిధ ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలతో కొత్తగూడెంకు వచ్చి ఎగ్జిబిషన్‌లో స్టాళ్లు ఏర్పాటు చేసిన మహిళా వ్యాపారులను వారు అభినందించారు. చిన్న వ్యాపారాలను ప్రోత్సహించేలా ఇలాంటి ఎగ్జిబిషన్లు నిర్వహించడం అభినందనీయమని డాక్టర్ నయీమ్ ఖురేషి, ప్రముఖ రియల్టర్ ఖలీల్ అన్నారు.
ఎగ్జిబిషన్‌ను సందర్శించే వారికి లక్కీ డిప్, లక్కీ డ్రా ద్వారా బహుమతులు అందించే అవకాశం కల్పించారు. వ్యాపారులు కూడా ప్రత్యేక ఆఫర్లు, బహుమతులతో సందర్శకులను ఆకట్టుకున్నారు. ఎగ్జిబిషన్‌లో ఇమిటేషన్ జ్యువెలరీ, చీరలు, చిన్నపిల్లల దుస్తులు, ఫ్యాషన్ మెన్స్‌వేర్, రాఖీ స్టాళ్లు, ఆయుర్వేద ఉత్పత్తులు, బ్యూటీ ప్రొడక్ట్స్, టాయ్స్, లెదర్ ఉత్పత్తులు, గేమ్స్, హెల్త్ ప్రొడక్ట్స్ తదితర స్టాళ్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి. సోలార్, స్టీల్ డోర్స్‌కు సంబంధించిన స్టాళ్లు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎగ్జిబిషన్‌లో అధిక శాతం మహిళా వ్యాపారులు పాల్గొనడం విశేషం.కార్యక్రమంలో ఉషోదయ సంస్థ నిర్వాహకులు ఇమంది ఉదయ్‌కుమార్, కృష్ణవేణి, మాడెం వేణుగోపాల్, వసుధ, ఇమంది గణేష్, ఇమంది హరికృష్ణ, సుష్మ, రాజ్, భరత్, లక్ష్మి, తరుణ్, సమీర్, హర్ష, భాను, సాయి ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

